keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం




వేములవాడ రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ.. మొక్కులు చెల్లించుకున్న భక్తులు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

### పోడు భూముల పట్టాల పంపిణీకి

# సిద్ధంగా ఉండాలి

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

అర్హులైన వారందరికీ పోడు భూముల పట్టాలను ఫిబ్రవరి లో పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. . సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో కంటి వెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, పామ్ ఆయిల్, టీచర్ ల బదిలీలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యకు సంబంధించి సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, ఇప్పటికే క్షేత్ర స్థాయిలో వంద శాతం సర్వే, గ్రామ సభలు పూర్తి చేసామని అన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రులు, సీఎస్

మిగతా 2 పేజీలో..

## ప్రజావాణికి 171 అర్జీలు



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 171 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు అక్కడికక్కడే పరిష్కారం చూపే దిశగా, సంబంధిత శాఖల అధికారులకు నేరుగా అర్జీలను ఇస్తూ సమస్యలను గురించి అడిగి తెలుసుకుంటు, వాటిని పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు పెట్టుకున్న అర్జీలకు అధికారులు ప్రాధాన్యం ఇచ్చి వెనువెంటనే పరిష్కరించే దిశగా కృషిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా, తహసిల్దార్ కొత్తపల్లి కార్యాలయానికి 17 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 15 ధరఖాస్తులు, మున్సిపల్ కార్పోరేషన్ కరీంనగర్ కార్యాలయానికి 13 ధరఖాస్తులు, మిగిలిన శాఖలలన్నిటింకి కలిపి 126 ధరఖాస్తులను మొత్తం 171 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు జి.వి. శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్ , ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జడ్పీసీఈవో ప్రియాంక, ,మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## నేడు 48 చోట్ల కంటి వెలుగు శిబిరాలు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జువేరియా**

కరీంనగర్, కెరటం న్యూస్

జిల్లాలో నేడు 48 ప్రదేశాలలో కంటి వెలుగు శిబిరాల నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జూవేరియాతెలిపారు. నేడు కరీంనగర్ పట్టణంలో 13 వార్డులలో వార్డ్ నెంబర్ 5,7,11,17,22, 27,33, 35,37,42,47,51, 57, హుజురాబాద్ పట్టణంలో రెండు వార్డులలో వార్డ్ నెంబర్ 3,7 ,మండలంలోని చెల్పూరు ,పెద్ద పాపయ్యపల్లి గ్రామాలలో, జమ్మికుంట పట్టణంలోని రెండు వార్డులలో వార్డ్ నెంబర్ 2,24 మరియు మండలంలోని సైదాబాద్, వావిలాలగ్రామాలలో ,వీణవంక మండలంలోని వీణవంక, చల్లూరు గ్రామాలలో ,చిగురు మామిడి మండలంలో చిగురు మామిడి, ముల్కనూరు గ్రామాలలో, చొప్పదండి మండలంలో వార్డు నెంబర్ 3, రుక్మాపూర్ గ్రామంలో, ఇల్లందకుంట మండలంలో ఇల్లందకుంట సిరిసేడు లో, గంగాధర మండలంలో గంగాధర, చర్లపల్లిరూరల్, బూరుగుపల్లి గ్రామాల్లో, రామడుగు మండలంలో రామడుగు, గోపాలరావుపేట, రామచంద్రపురం గ్రామాల్లో, కొత్తపల్లి మండలంలో కొత్తపల్లి, వార్డ్ నెంబర్ 9, ఆసిఫ్ నగర్, చామనపల్లి గ్రామాలలో, మానకొండూరు మండలంలో మానకొండూర్, చెంజర్ల, వేగురుపల్లి గ్రామాలలో, సైదాపూర్ మండలంలో సైదాపూర్, ఎలబోతారు గ్రామాలలో, కేశపట్నం మండలంలో కేశపట్నం, కొత్త గట్టు గ్రామాలలో, తిమ్మాపూర్ మండలంలో తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ, గన్నేరువరం గ్రామాలలో మొత్తం 48 ప్రదేశాలలో 48 కంటి వెలుగు బృందాలు పనిచేస్తున్నాయని అందరూ 18 సంవత్సరములు పైబడిన వారందరూ తమ ఆధార్ కార్డు తీసుకొని కంటి వెలుగు శిబిరాలను సందర్శించి పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని మన ప్రభుత్వ లక్ష్యమైనటువంటి నివారింపతగ్గ అందత్వముక్త తెలంగాణ సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జువేరియా తెలిపారు.

## రాజ్యాంగ హక్కులపై అవగాహన పెంచుకోవాలి

**జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎలుక ఆంజనేయులు**

కెరటం న్యూస్, మానకొండూర్

రాజ్యాంగ హక్కులపై అందరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎలుక ఆంజనేయులు అన్నారు. తిమ్మాపూర్ మండలం గొల్లపల్లిలో సర్పంచ్ మల్లెతుల అంజయ్య ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించగా, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎలుక ఆంజనేయులుగారు హాజరై మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. దళిత బిడ్డలు బాగా చదువుకోవాలని చదువుతూనే సమాజంలో గొప్ప గొప్ప స్థానాల్లో ఉంటారని, పౌరహక్కులను ఎలా విని యోగించుకోవాలి తెలిపి, దళితులు ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే వాటిని పరిష్కరించడమే పౌర హక్కుల సాధన అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తిరెడ్డి మండల తహసీల్దార్ కనకయ్య, ఆర్.ఐ అనిలా ఏపీఎం కిరణ్, దళిత నాయకులు చెవుల మల్లేశం మామిడి అనిల్ తుంగ భాస్కర్, కర్ర రవి,నర్సయ్య, మామిడి లత, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎలుక ఆంజనేయులు, సర్పంచ్ అంజి యాదవ్

## రోడ్లు,ఫుట్‌పాత్‌లు ఆక్రమించొద్దు

కరీంనగర్, కెరటం న్యూస్

వ్యాపారులు రోడ్లు,ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని పండ్లు, కూరగాయలు అమ్మకుండా చూడాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మున్సిపల్, పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం కరీంనగర్ పట్టణంలో బస్టస్టాండ్ నుండి గీతా భవన్ వరకు ఐ బి గెస్ట్ హౌస్ నుండి అర్టీసీ వర్క్ షాప్, సుభాష్‌నగర్ రోడ్డు వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలనుఆమె పరిశీలించినారు. ఫుట్‌పాత్‌లు, రోడ్లను పండ్లు, కూరగాయల వ్యాపారులు, ఇతరులు ఆక్రమించకుండా తగు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ మరియు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డీసీపీ సుభాష్,సిఐ లక్ష్మీబాబు , మున్సిపల్సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఫుట్‌పాత్‌లు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

